పాలీసెట్‌లో జ్ఞానహర్షితకు ఫస్ట్ ర్యాంక్

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని తురువోలు గ్రామానికి చెందిన పోతుల జ్ఞానహర్షిత ఇటీవల విడుదల చేసిన పాలీసెట్ పరీక్ష ఫలితాల్లో 120కి 120 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించింది. దీంతో ఆమె తల్లితండ్రులు, స్నేహితులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆమెను అభినం దించారు. ఈ సందర్భంగా హర్షిత మాట్లాడుతూ ట్రిబుల్ ఐటీలో ర్యాంక్ సాధించేందుకు కృషి చేస్తానన్నారు.

ప్రత్యేక హోదా, విభజన హామీలను కేంద్రం విస్మరించింది

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వేగి వెంకటేష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: కేంద్రం ప్రత్యేక హోదా విభజన హామీలను మర్చిపోయిందని అనకాపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వేగి వెంకటేష్ అన్నారు. బుధవారం రోటరీ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ అనకాపల్లి సభలో ఉక్కు పరిశ్రమ గురించి ఏమి మాట్లాడకుండా ప్రజల్ని మోసం చేసారన్నారు. రైల్వే జోన్ వ్యవహారం ఒకరి మీద ఒకరు నెట్టుకుంటున్నారని, మన రాష్ట్రంలో 5000 కిలోమీటర్ల జాతీయ రహదారి ఎక్కడ వేశారని ఆయన ప్రశ్నించారు. నైతిక విలువలు లేని కూటమి చిత్తశుద్ధి లేని చంద్రబాబు, రాజకీయ అవగాహన లేని పవన్ కళ్యాణ్, అవినీతి జగన్ మన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఉన్నారని అన్నారు. వైసీపీ తుంపాల షుగర్ ఫ్యాక్టరీని లిక్విడేషన్ చేసిందని గోవాడ షుగర్ ఫ్యాక్టరీని నష్టాల్లోకి నెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న మంత్రి అమర్నాథ్ కనీసం ఏనాడు షుగర్ ఫ్యాక్టరీ గురించి పట్టించుకోలేదన్నారు ఫ్యాక్టరీలు మూతపడ్డానికి జగన్ ప్రభుత్వమే కారణమని అన్నారు. కల్తీ మద్యం విక్రయించి వేల కోట్లు జగన్ అవినీతి పాల్పడ్డాడన్నారు. యువత ఉపాధిని ప్రభుత్వం గాలికి వదిలేసిందని దీంతో యూత్ మొత్తం గంజాయి డ్రగ్స్‌కు బానిస అవుతున్నారన్నారు. సీఎం రమేష్ ఏ ప్రాంతానికి చెందిన వ్యక్తి అని ప్రశ్నించారు. ఈ ప్రాంత సమస్యలపై ఆయనకు కనీసం అవగాహన లేదన్నారు. సీఎం రమేష్‌కు అనకాపల్లి ప్రజల కన్నా అనకాపల్లి జిల్లాలో ఉన్న వనరుల మీదే అత్యంత ప్రేమ ఉందని, ఈ ప్రాంతంలో ఉన్న మైనింగ్, ల్యాండ్, కోస్టల్ కారిడార్ వీటిపై సీఎం రమేష్ కన్ను పడిందన్నారు.

అనకాపల్లి జిల్లా ప్రశాంతతను సీఎం రమేష్, బూడి ముత్యాల నాయుడు ఇద్దరు పాడు చేశార న్నారు. ఈ ప్రాంత యువకులకు గుండాయిజం ఫ్యాక్షనిజం పరిచయం చేస్తు న్నారని వెంకటేష్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అనకాపల్లి బెల్లం మార్కెట్‌కు పూర్వ వైభవం తీసుకువస్తుందన్నారు. చెరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి చెరకు దిగుబడి అధికంగా వచ్చేలా వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందన్నారు.

కాంగ్రెస్ హామీతో యువత మహిళ రైతు బంగారు భవిష్యత్ మెరుగైన ఆరోగ్యం వైద్యం అందుతుందని అన్నారు. విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఐ.ఆర్.గంగాధర్, రుత్తల శ్రీరామ్ మూర్తి, తనకాల అనంతరావు, డాక్టర్ బోని తాతారావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, సీపీఎం నాయకులు గంట శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఈ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పి ఇండియా కూటమికి అధికారం ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ పిలుపునిచ్చారు. ఇండియా కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్య ర్థులతో కలిసి జిల్లా కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ గడిచిన 10 సంవత్స రాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఈ దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టిందని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఇవ్వాల్సిన విభజన హామీలు అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగు తున్నారో ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. తాళ్లపాలెంలో జరిగిన ఎన్నికల సభలో పాల్గొన్న మోడీ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై మాటైనా మాట్లాడకపోవడం వాళ్ల వైఖరిని బయటపెట్టిందని తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని బాలేపల్లి అన్నారు.

యలమంచిలి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం

విశాలాంధ్ర - యలమంచిలి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా యలమంచిలి పరిధిలోని ధర్మవరం, ఎస్సీ కాలనీ, మెయిన్ రోడ్డు, తులసినగర్, తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగింది. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో వివరిస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తనకాల అనంతరావు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనని గెలిపిస్తే యలమంచిలి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి పాటుపడతానని పట్టణంలో త్రాగు నీటి సమస్య లేకుండా చేస్తానని, పెంజెరువు అభివృద్ధి పరుస్తానని అన్నారు. ఈ ప్రచారంలో సిపిఎం జిల్లా నాయకులు కర్రి అప్పారావు, కాంగ్రేగుల రామసదా శివరావు, ఎస్.బ్రహ్మాజీ, కాంగ్రెస్ నాయకులు పాలమరశెట్టి ఆదిమూర్తి, రావి రామసత్యం, బిశెట్టి పెంటరావు, కడియాల వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

హస్తం గుర్తుకు ఓటెయ్యండి

- ఇండియా కూటమి అభ్యర్థి జగతా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - చోడవరం: హస్తం గుర్తుకు ఓటెయ్యండి, రాష్ట్ర అభివృద్ధికి బాటెయ్యండి అనే నినాదంతో ఇండియా కూటమి అభ్యర్థి జగతా శ్రీనివాసరావు బుధవారం చోడవరం నియోజవర్గం రోలుగుంట మండలంలో ప్రతీ ఓటరును కలుసుకుని జాతీయ కాంగ్రెస్ ను గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. రోలుగుంట మండలంలోని కంచుగుమ్మ, భోగాపురం, కొండపాలెం, కొమరవోలు, అంట్లపాలెం, కొవ్వూరు, జానకిరాంపురం, రోలుగుంట గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేసారు. హస్తం గుర్తుపై ఓటేసి, బడుగు బలహీనవర్గాలు, కార్మిక, కర్షక అన్ని రంగాల ప్రజలకు న్యాయం చేసే విధంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో వివరించారు. రోలుగుంట మండలంలో విస్తృతంగా చేసిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి వెంట వి.చిరంజీవి, ఎస్వీ. నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులగం రమణజీ, వి.మధు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ

అభిమానులు పాల్గొన్నారు. ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని రోలుగుంట మండలంలో ప్రచారం చేయడంతో పాటు అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేసారు.

ఎన్నికల ప్రచారంలో వాలంటీర్

విశాలాంధ్ర - పరవాడ: ఎన్నికల ప్రచారంలో గ్రామ వాలంటీర్లను వినియోగించ డానికి వీల్లేదని ఎన్నికల సంఘం పదే పదే చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవేమీ అమలు కావడం లేదు. పరవాడ మండలం పెదముషిడివాడ గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన వైసీపీ ఎన్నికల ప్రచారంలో జె.ప్రవీణ్ అనే వాలంటీర్ పాల్గొన్నాడు. స్థానిక వైసీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టాడు. దీనిపై పలువురు కూటమి నాయకులు మండల పరిషత్ కార్యాలయంలో పిర్యాదు కూడా చేసారు. అయితే అధికారులు ఇప్పటి వరకు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తక్షణమే అధికారులు స్పందించి వాలంటీర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జనసేనను వీడి సొంత గూటికి వైసీపీలోకి

విశాలంధ్ర - అచ్యుతాపురం: గ్లాసుకు వగుళ్ళు ఏర్పడుతున్నాయి. జనసేనలో చేరినవారు తిరిగి తమ సొంత గూటికి వైసీపీలోకి చేరుతున్నారు. బుధవారం ఎలమంచిలి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణ మూర్తి రాజు (కన్నబాబు) సమక్షంలో నడింపల్లి, జీవి అగ్రహారం గ్రామాలకు చెందిన వారు జనసేనను వీడి వైసీపీలో చేరారు. వీరికి కన్నబాబురాజు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి తిరిగి ఆహ్వానించారు. చెప్పుడు మాటలు విని ఆ పార్టీలో చేరామని అక్కడ నాయకుల విధి విధానాలు నచ్చక వారితో బయటకు వచ్చేసామని కన్నబాబురాజు గెలు పునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నవారు.

కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర - కోటవురట్ల: రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థుల గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కుమారుడు సీఎం రిత్విక్ అన్నారు. బుధవారం మండలంలో కోటవురట్ల, గొల్లపేట, బీసీ కాలనీలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సీఎం రమేష్ కుటుంబ సభ్యులంతా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి పనులు చేసే కూలీల వద్దకు వెళ్లి కూలీల సాధక బాధలను తెలుసుకొని వారితో మాట్లాడారు. రాష్ట్రంలో పేదవారి బతుకులు బాగుపడాలంటే మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో పేదల బతుకులు మారతాయని ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపైన కమలం గుర్తుపైన ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనితను ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జానకి శ్రీనివాస్‌రావు, లాలం కాశి నాయుడు, పివి సూర్యారావు, పినపాత్రుని బాబ్జి, యేసు, హరిబాబు, సుంకర బాబ్జి, బత్తుల శ్రీను, కోటి, లావరాజు, కుమార్ జనసేన నాయకులు బద్రి, రంగబాబు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత, ఎంపి అభ్యర్థి సీఎం రమేష్‌లకు ఓట్లు వేసి గెలిపించాలని కూటమి పార్టీల నాయకులు పట్టణంలోని పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయ కులు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, యాళ్ల వరహాలబాబు, గూటూరు శ్రీనివాసరావు, చిక్కాల శ్రీను, ఆచంట దొర, బిఎస్ నారాయణ, గొల్లపల్లి నాగు, శివలంక నాగమల్లి, గీసాల పద్మావతి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏలేరు కాలువలో మహిళ మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని తాళ్లపాలెం ఏలేరు కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని బుధవారం పోలీసులు గుర్తించారు. ఏలేశ్వరం నుండి స్టీల్ ప్లాంట్‌కు వెళుతున్న ఏలేరు కాలువలో మహిళ మృతదేహం కొట్టుకొని వచ్చింది. మృతదేహాన్ని ఎవరైనా గుర్తిస్తే సమాచారం అందజేయాలని పోలీసులు తెలిపారు. సిఐ వినోద్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూటమి అభ్యర్థులకే మా మద్దతు

విశాలాంధ్ర - గొలుగొండ: నాయీ బ్రాహ్మణులందరూ రానున్న ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన అభ్యర్థులకే తమ మద్దతు అని జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా సాధికార సమితి ప్రెసిడెంట్ పుల్లేటికుర్తి రమేష్, పెద్ద బొడ్డేపల్లి నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యదర్శి పెద్దపల్లి శ్రీను తెలిపారు. నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్‌ను గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంపాల రాజ్ కుమార్, రాజన్న అప్పలరాజు, రాజన్న గంగరాజు, రాజన్న శంకర్రావు, త్యాగరాజ నాయి బ్రాహ్మణ సంఘం సేవా సంఘం చీపురుపల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుండి జనసేనలో చేరికలు

విశాలాంధ్ర - మునగపాక: మునగపాక గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నుండి జనసేనలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి వరశు రాం, గ్రామ శాఖ అధ్యక్షులు సూరిశెట్టి అప్పలనాయుడు, బొడ్డేడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జనసేనలో చేరారు. వీరికి సుందరపు విజయ్‌కుమార్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజలకు సేవ చేస్తా గెలిపించండి

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఇంటికొక ఓటు వేసి గెలిపిస్తే నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ప్రముఖ న్యాయవాది, నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైపురెడ్డి భద్రాచలం అన్నారు.

బుధవారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాను భవిష్యత్తు నాయకుడిగా ఎదగడానికి ఇప్పుడు నుంచే బాటలు వేసుకుంటున్నానన్నారు. తమ తండ్రి బుచ్చయ్య నాయుడు రాజకీయంగా పలుకుబడి కలిగిన వ్యక్తిగా నర్సీపట్నం వాసులకు సుపరిచితులన్నారు. తన గుర్తు పాదరక్షలని ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

ఎన్డీఏ కూటమి గెలుపునకు బుల్లితెర నటుల ప్రచారం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండల కేంద్రమైన మాడుగులలో బుధవారం ఎన్డీఏ కూటమి గెలుపు కోసం టీవీ సీరియల్ నటులు ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండారు సత్యనారాయణమూర్తిని, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి స్థానానికి పోటీ చేస్తున్న రమేష్‌ను గెలిపించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో కార్తీకదీపం, రక్తసంబంధం, కుంకుమపువ్వు, ముద్దమందారం టీవీ సీరియల్స్‌లో పనిచేసిన నటులు, మాడుగుల ఎన్డీఏ కూటమి సభ్యులు పాల్గొన్నారు.

Format C-1
Declaration about criminal cases

(As per the judgment dated 25" September, 2018, of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors.Vs. Union of India & Anr.)
Name and address of candidate: **Sundarapu Vijay Kumar** son of Sundarapu Satyanarayana resident of D.No.3-53, Kothuru (Post & Village), Rambilli Mandal, Anakapalli District
Name of political party: **JANASENA PARTY**
(Independent candidates should write "Independent" here)
Name of Election: **AP General Elections – 2024**
*Name of Constituency: **32.YELAMANCHILI**
I **SUNDARAPU VIJAY KUMAR** (name of candidate), a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

SL. No	NAME OF COURT	CASE NO AND DATED	STATUS OF CASE(S)	SECTION(S)OF ACTS CONCERNED AND BRIEF DESCRIPTION OF OFFENCE(S)
1	IN THE HONOU RABLE COURT OF VII ADDI TIONAL METROPOLITAN MAGISTRATE AT VISAKHAPATNAM	FIR 370/2022 AIRPORT P.S. 15-10-2022	NO NOTICE / INFORMATION	U/S 147, 148, 149, 341, 307, 324, 325, 427, 188, 120-B R/W 34 IPC AND SECTION 3 OF PDPP ACT GROUP OF PEOPLE ATTACKED ON SMT S.ROJA
2	IN THE HONOURABLE COURT OF VII ADDI TIONAL METRO POLI-TAN MAGISTRATE AT VISAKHAPATNAM	CC 6498/ 2022 (23-11-2022) POSTED TO 05-06-2024 (FIR NO. 247 /2022 AIRPORT POLICE STATION),	SUMMONS (NOT SERVED)	UNDER 323,342,506, 34, IPC NO KNOWL-EDGE ABOUT DESCRIPTION OF OFFENCES AS THE COPY OF NOTICE / CHARGE SHEET/ SUMMON, ARE NOT SERVED
3	NO KNOWLEDGE ABOUT COURT JURISDICTION	FIR 89/2022 DT. 30-03-2022 RABALE MIDC POLICE STATION NAVI MUMBAI	41 (A) NOTICE SERVED	UNDER SECTIONS 406, 420, 408, 465, 467, 468, 34 IPC CASE AGAINST MR. K. SATYA NARAYANA AND OTHER FOR CONDUCT-ING FRAUDULENT ACTIVITIES IN THE BUSINESS OF M/S RNP SCAFFLODING AND FORMWORK PRIVATE LIMITED
4	IN THE HONOURABLE VII MMC, AT BHIMILIPATNAM	FIR NO.511 /2021 PM PA LEM POLICE STATION, Visakhapatnam	CLOSED (NO NOTICE WAS SERVED)	UNDER 151 CRPC NO KNOWLEDGE ABOUT DESCRIPTION OF OFFENCES AS THE COPY OF NOTICE/ CHARGE SHEET WAS NOT SERVED
5	IN THE HONOURABLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT YELAMANCHILI	CC NO. 1443 / 2022, (22 11-2022) POS TED TO 28-06-2024 (FIR NO. 242 /2021, ATCHUTAPURAM POLICE STATION)	SUMMONS (NOT SERVED)	UNDER SECTION 353, IPC NO KNOWL-EDGE ABOUT DESCRIPTION OF OFFENCE AS THE COPY OF CHARGE SHEET IS NOT SERVED
6	IN THE HONOURABLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT YELAMANCHILI	FIRNO.241/2021,ATCHU TAPURAM POLICE STA-TION	CLOSED (NO NOTICE WAS SERVED)	UNDER 151 CRPC NO KNOWLEDGE ABOUT DESCRIPTION OF OFFENCES AS THE COPY OF NOTICE/CHARGE SHEET WAS NOT SERVED
7	IN THE HONOURABLE COURT OF JUDICAL MAGISTRATE- FIRST CLASS AT SONOPAT, HARYANA	CASE NO. CHI /144 /2021,27-01-2021 FIR 16/2020 RAI POLICE STATION, SONO PET, HARYANA POSTED TO 15-07-2024	FOR FRAMING CHARGS	UNDER SECTIONS 406, 506 IPC PACER PUMP WAS GIVEN FOR RENT AND THAT WAS NOT GIVEN BACK AND THREATEN
8	IN THE HONOURABLE II ACMM COURT, AT VISAKHAPATNAM	CC 2565/ 20 20 (06-10-20 20) Posted 20-05-2024 (FIR NO. 39 2 /2019, II TOW N PS , VISAKHAPATNAM)	SUMMONS (NOT SERVED)	UNDER SECTION 34 , 341, 353 IPC NO KNOWLEDGE ABOUT DESCRIPTION OF OFFENCES AS THE COPY OF NOTICE /CHARGE /SUMMONS SHEET NOT SERVED
9	IN THE HONOURABLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT YELAMANCHILI	FIR NO 41/2012, RAMBILLI POLICE STA-TION, 06-06-2012 C.C NO. AWAITED	CHARGE SHEET FILED ON 23-02-2020 DDR NO.13684/2 DT. 13-12-2022 C.C NO	U/S 307, 332, 353, 341, 147, 148 R/W 149 IPC, SEC 4 OF PDPP ACT, SEC 7 (I) CRI MINAL LAW AMENDMENT ACT - 1932 R/W SEC 2 OF CRIMINAL LAW AMENDMENT ACT (AP EXTENSION ACT - 19 79) NO KNOWLEDGE ABOUT DES CRIPTION OF OFFENCES AS THE COPY OF NOTICE / CHARGE SHEET /SUMMONS ARE NOT SERVED

(B)DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

SL. No	NAME OF COURT & DATE(S) OF ORDER(S)	DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENTIMPOSED	MAXIMUM PUNISHMENT IMPOSED
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

sd/- SUNDARAPU VIJAY KUMAR
JANASENA PARTY MLA CONTESTING CANDIDATE 32. YELAMANCHILI, ANDHRAPRADESH LEGISLATIVE ASSEMBLY-2024

పాల్తేరు తలుపులమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

అమ్మవారిని దర్శించుకున్న నాయకులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పాల్తేరు గ్రామంలో కడిమి చెరువు గట్టుమీద ఉన్న తలుపులమ్మ అమ్మ వారి ఆలయంలో గంధ అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చనలు, ముడుపులు, మొక్కుబడులు చెల్లించారు. ఆలయ ధర్మకర్త దేవవరపు వెంకట్రావు కుటుంబ సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అన్నసమారాధన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు, నాయకులు తోట నగేష్, పెదిరెడ్డి చిట్టిబాబు, దేవవరపు రాజబాబు, ఇసరపు సత్యనారాయణ, దేవవరపు రఘు, దేవవరపు వెంకటేశ్వరరావు, బొంది కాశీవిశ్వనాద్, విశ్వనాధుని బద్రి నారాయణ తదితరులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

ఉపాధిహామీ కూలీలతో సిఎం రమేష్ కోడలు పూజిత భేటీ

విశాలాంధ్ర-కశింకోట: మండలంలో ని చింతలపాలెం నరసింగబిల్లి గ్రామాలలో ఉపాధి మహిళా కూలీలతో ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ కోడలు సిఎం పూజిత బుధవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పూజిత మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టం (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023) పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చట్టాన్ని తీసుకువచ్చారని జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే మన భూములు కూడా మనకి కాకుండా పోతాయి అని రైతుల భూములను బలవంతంగా లాగేసుకుంటారని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటూ సీఎం అయి వచ్చారని ఆ ఒక్క ఛాన్స్ తోటే మన రాష్ట్రం అధోగతి పాలు చేసి అప్పుల ఊబిలోకి నెట్టేశారని తెలియజేసారు. యువతకు ఉపాధి కల్పించాలని పరిశ్రమలు నిర్మించాలన్న మన రాష్ట్రం అప్పుల ఊబి నుండి బయటపడాలని మన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కొణతాల రామకృష్ణ గుర్తు గాజు గ్లాస్ పైన ఎంపీ అభ్యర్థి అయిన సిఎం రమేష్ గుర్తు కమలం పువ్వు పైన రెండు ఓట్లు వేసి గెలిపించండి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్య దర్శి గొంతిని శ్రీనువాసరావు, పి అప్పారావు, ఉపాధి హామీ పథకం కూలీలు, మహిళలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపునకై గడప గడపకు కళ్యాణి

- అవినీతి అంటని రామకృష్ణని,

అనకాపల్లి అభివృద్ధి కై సి.ఏం రమేష్ ను గెలిపించండి

- టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు పెదపాటి కళ్యాణి

విశాలాంధ్ర-కశింకోట: అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ,జనసేన , బీజేపీ ల ఉమ్మడి అభ్యర్థి సీయం రమేష్ ను, అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి కూటమి అభ్యర్థి గా కొణతాల రామకృష్ణ ను అత్యధిక మెజార్టీ తో సార్వత్రిక ఎన్నికలలో గెలిపించాలని కోరుతూ టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పెదపాటి కళ్యాణి గడప గడపకు కార్యక్రమం గత కొన్ని రోజుల నుండి చేపట్టారు. కశింకోటలో ఆమె స్వగృహం నుండి ప్రచారం ప్రారంభించి ఇందిరా కాలనీలో గడప గడప తిరిగారు. బుధవారం ఉదయం ప్రారంభమైన ప్రచార కార్యక్రమం అఫిషియల్ కాలనీ,భవాని కాలనీ, కోనేర్ గట్టు ప్రాంతాలలో గడప గడపకు సుడిగాలి పర్యటన చేశారు. ఆమెకు ప్రతి ఇంటా సాధర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ వైసిపి పాలన వైఫల్యాలను ఎండ గడుతూ కూటమి అభ్యర్థులకు ఎందుకుఓటు వేయాలో వివరించారు. పార్లమెంటు అభ్యర్థి సీయం రమేష్ గడిచిన 12 సంవత్సరాలుగా రాజ్యసభ సభ్యులు గా ప్రజాసేవలో ఉన్నారు అని రాష్ట్రంలో అనేక సందర్భాల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తి. ఎన్నోవందల మంది కి ఉపాధి చూపించిన మంచి మనిషి సీయం రమేష్ అన్నారు. అదేవిధంగామనందరి మనిషి మచ్చలేని నాయకుడు కొణతాల రామకృష్ణ అన్నారు. ఒక ఉద్యమ కారుడు. నిశ్శబ్ద విప్లవ కారుడు. ప్రజలకు ఏదైనా సమస్య వస్తే అది ప్రభుత్వపరంగా పరిష్కరింపబడేవరకు విశ్రమించని విక్రమార్కుడు అన్నారు. అది రైతుల నల్లబెల్లం సమస్య కావచ్చు,,రైవాడ నీటి సమస్య కావచ్చు, మున్సివల్ ఉద్యోగుల జీతాలు సమస్య కావచ్చు, అనకాపల్లి మెయిన్ రోడ్ విస్తరణ కావచ్చు అని తెలిపారు., శారదానది కి ఇరువైపుల వరద నివారణకోసం గట్లు నిర్మాణం మనం మార్చి పోగలమా... ఇవి కదా కొణతాల చేసిన అభివృద్ధి కి తార్కాణాలు అని అన్నారు. ఇలాంటి వారికి ఓటువేసి వారి విజయానికి సహకరించమని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బూత్ ఇన్చార్జ్ లు స్వోష సాయి, తట్టా శ్రీను,సంతోష్, వాలంటీర్ నాయుడు అధిక సంఖ్యలో మూడు పార్టీల అభిమానులు,మహిళలు పాల్గొన్నారు.

వార్డు మెంబర్గా గెలవలేని సీఎం రమేష్ ఎంపీగా నెగ్గగలడా?

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై తప్పుడు ఆరోపణలు సరికావు

నిబద్ధత కలిగిన నాయకుడు ఉమాశంకర్ గణేష్

అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడారి కిషోర్ కుమార్

విశాలాంధ్ర-నర్సీపట్నం : రాయలసీమ జిల్లాల్లో వార్డు మెంబర్గా గెలవలేని సీఎం రమేష్ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ మెంబర్గా నెగ్గుకు రావటం అసంభవమని, ఉత్తరాంధ్రలోని సమస్యలపై తెలియని వ్యక్తి అనకాపల్లి జిల్లాలో ఎంపీగా పోటీకి దించడం ఎంతవరకు సమంజసం అని అనకాపల్లి పార్లమెంట్ వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడారి కిషోర్ కుమార్ అన్నారు.బుధవారం ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనకాపల్లి ఎంపీగా స్థానిక నాయకులే ఉండాలంటూ పలుమార్లు మాట్లాడిన అయ్యన్న ఇప్పుడు ఎందుకు నోరు మెదపటం లేదన్నారు. సీఎం రమేష్ కి అనకాపల్లి జిల్లా ఎల్లలు,ఉత్తరాంధ్ర సమస్యలు తెలియవని ఎంపీగా గెలిస్తే అనకాపల్లి లోని పరిశ్రమలు కబ్జాలకు గురవుతాయన్నారు. బ్యాంకులను బురిడీ కొట్టించిన దోపిడి దొంగ అంటూ ఎద్దేవా చేశారు. రాజ్యసభ సభ్యుడిగా సీఎం రమేష్ ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు తదితర అంశాలపై ఎప్పుడు మాట్లాడలేదన్నారు. కొడుకు విజయ్ కి రావాల్సిన ఎంపీ సీటు అమ్మేసుకొని వందల కోట్ల రూపాయలు అయ్యన్న కుటుంబ సభ్యులు ముడుపులు కట్టుకున్నారన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రూపొందించింది బిజెపి యే...

దేశంలోని 29 రాష్ట్రాలలో రైతులు రైతు కుటుంబాలకు సంబంధించి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చింది బిజెపి ప్రభుత్వమేనన్నారు. నీతి అయోగ్ చైర్మన్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని, దీనికి గెజిట్ నోటిఫికేషన్ ఏర్పాటు చేసి రాష్ట్రపతి ఆమోదంతో నీతి అయోగ్ ద్వారా యాక్ట్ని తీసుకు వచ్చారన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ కి కూడా ఈ విషయం తెలుసని కావాలనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు వీరిని విశ్వసించరన్నారు. ఈ అంశంపై మాట్లాడ్డానికి ఎక్కడైనా సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నవరత్నాల స్కీమ్ కి 2లక్షలు, 83 వేల కోట్ల బడ్జెట్ సరిపోవట్లేదని, సూపర్ సిక్స్ పథకాలకు నాలుగు లక్షల కోట్ల బడ్జెట్ అవుతుందని వీటిని ప్రజలకు ఏ విధంగా అందించడం సాధ్యపడుతుందో చంద్రబాబు చెప్పాలన్నారు. సమావేశంలో ఏపీ కల్చరల్ అసోసియే షన్ హెడ్ జోగినాయుడు, వైసిపి సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ చేపట్టిన అభివృద్ధితో గ్రామాల రూపరేఖలే మారాయి

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు

విశాలాంధ్ర-పాయకరావుపేట: వైసీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కోట్ల రూపాయల నిధులతో గ్రామాలు అభివృద్ధి చేసి గ్రామ రూపరేఖలు మార్చేశారని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. మండలంలోని పీఎల్ పురం, సీతారాంపురం, నామవరం, ఎస్.నర్సాపురం, రాజగోపాలపురం, కందిపూడి, ఈదటం గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో కంబాల జోగులు మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో పాఠశాలలు, ఆసుపత్రులు, గ్రామ సచివాలయాలు, ఆర్‌బికె సెంటర్లు తదితర ఏర్పాటు చేశారన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. దేశంలో ఏరాష్ట్రంలో అమలు జరగని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేశారని తెలిపారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గా తనకు, ఎంపి అభ్యర్థిగా బూడి ముత్యాలనాయుడుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కోరుకున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు తిరిగి అమలు జరగాలంటే జగన్ ముఖ్యమంత్రి కావడంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. జగనన్న ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో కట్టుకున్న ఇళ్లతో కొత్తగా ఊళ్లు ఏర్పడుతున్నాయని తెలిపారు. పీఎల్‌పురం గ్రామ సర్పంచ్ పదాల సోమన్న దొర మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభివృద్ధి అంతా వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిందన్నారు. ఇళ్ల పట్టాలు ఇస్తానని గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కూటమి నాయకులు గ్రామానికి ఏం చేశారో ప్రజలు ప్రశ్నించాలని సూచించారు. సర్పంచ్‌గా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, టిడిపి ఎంపిటిసి గ్రామంలో వెయ్యి రూపాయలు పనులు చేశారా అని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొంతమందికి ఇళ్ల స్థలాలు ఇవ్వలేకపోయామని, మరలా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిగిలిన వారికి కూడా ఇళ్ల స్థలాలు వచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పాఠశాలలు, సచివాలయం, ఆర్‌బికె, రోడ్లు, డ్రైన్లు, ఇంటింటికి కుళాయి వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి అని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, జిల్లా ప్రచార కమిటి విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, పక్కుర్తి లోవకుమార్, రామాల శ్రీను, పల్లెల వెంకట్, బొడ్డా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే వారిపైన నిందలా?

నిజా నిజాలు తెలుసుకోవాలి కోరాడ రాజబాబుకు కాకర ప్రశ్న

విశాలాంధ్ర-ఆనందపురం : తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే వారిపై మీలాంటివారు నిందలు వేయడం ఆశ్చర్యంగా ఉందని కోరాడ రాజబాబు కు సూటిగా కాకర వెంకటరమణ ప్రశ్నించారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ ఈనెల 4వ తారీఖు శనివారం కాకినాడలో జరిగిన ప్రజా గళం సభలో తెలుగుదేశం పార్టీలోకి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోనే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. 1994 సంవత్సరం నుంచి టిడిపి పార్టీలో ఉంటూ పార్టీ కోసం బలంగా పనిచేస్తున్నామని నాలాంటి వ్యక్తిపై నిందలు వేయడం తగదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ గంటా శ్రీనివాసరావు అభిమానంతో సీటువచ్చిన రోజే ఆయనను కలిసి అభినందనలు తెలిపామని, అలాగే తెలుగుదేశం పార్టీలో మండల యువత అధ్యక్షునిగా, జిల్లా కమిటీ లో కార్యదర్శిగా, మండల పార్టీ అధ్యక్షునిగా 2 సార్లు అలానే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శిగా పనిచేసి ఉన్నాను. గత 30 సంవత్సరాలుగా ఆస్తుల అమ్ముకొని పార్టీకి అండగా ఉన్నామని,మీరు మాట్లాడినప్పుడు వెల్లంకి గ్రామ నాయకులు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు కదా, వాళ్ళు 2019 లో మీరు చెప్పే వర్గం ఏ పార్టీలో ఉన్నారో ఏ పార్టీ కి సపోర్ట్ చేశారో మండలం లో ఉన్న అందరికీ తెలుసు. అసలు వీరు తెలుగుదేశం పార్టీకి కోసం 2019 ముందు ఏదైనా పని చేశారా, ఇక్కడ అవకాశవాదులు ఎవరో మీరే ఇప్పటికైనా తెలుసుకోవాలని మీరు నాకోసం మాట్లాడే అర్హత లేదు, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఒక ప్రోటోకాల్ పద్ధతితోనే ఆయన సమక్షంలో మేము పార్టీ లో చేరామని అని తెలిపారు. ఒక జాతీయ అధ్యక్షులు వేసిన కండువా మీరు గౌరవం ఇవ్వలేదంటే మీరు మాట్లాడే అర్హత లేదు. కావాలనే గ్రామాల్లో గ్రూపులను ప్రోత్సహించడం వలన పార్టీకి తీవ్ర నష్టం జరిగే పరిస్థితి ఉంది. మీరు నిజంగా పార్టీ కోసం పనిచేస్తున్న అనిపించుకుంటే ప్రతి ఒక్క ఓటు ముఖ్యం అనుకుంటే నాయకులు అందరిని కలిసి పనిచేయాలని పిలుపునిచ్చే వాడివని కాబట్టి ఆలోచించి మాట్లాడితే మంచిది అనీ తెలిపారు. అప్పటికి ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ గెలుపునకు బలంగా పనిచేసే రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుదుని అలాగే భీమిలి శాసనసభ్యులుగా గంటా శ్రీనివాసరావుని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని రానున్నది కూటమి ప్రభుత్వం మేనని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, 3 వ వార్డు పిన్నింటి అమలా రాంబాబు, 5వ వార్డ్ కాకర పద్మ, 6 వ వార్డు వసి అది లక్ష్మి పైడిరాజు, 9 వ వార్డ్ అక్కరబోయిన నర్సింగ్ రావు10వ వార్డు మెంబర్ యర్రంశెట్టి అప్పలరాజు, ఎస్సీ సెల్ నాయకులు కొమ్ము అప్పల రాజు,కొల్లి బంగారాజు,జమ్ముల రమణ,దుక్క శీను తదితరులు పాల్గొన్నారు.

అనిత ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-యస్.రాయవరం :మండలంలో రామయ్య పట్నం, ధర్మవరం, సోముదేవుపల్లి, పెదగుమ్ములూరు, గుర్రాజుపేట గ్రామాల్లో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిని వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారం. రాష్ట్రంలోని అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై. వినోద్ రాజు, మండల టిడిపి అధ్యక్షులు అమల కంటి అబద్ధం, టిడిపి సీనియర్ నాయకులు నల్లపరాజు వెంకటరాజు, పల్లెల బుజ్జి, సుంకర శ్రీను, ప్రగడ తులసి తదితరులు పాల్గొన్నారు.

బొడ్డు శ్రీనివాస్ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-చీడికాద : కాంగ్రెస్ పార్టీతోనే తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ సిపిఐ సిపిఎం ఇండియా కూటమి అభ్యర్థి బొడ్డు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఇంటింటికి తిరిగి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం ఖాయం అన్నారు ప్రజలు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రెండు ఓట్లను హస్తం గుర్తుపై ఓటు వేసి కూటమి ఎమ్మెల్యేగా బొడ్డు శ్రీనివాస్ ను ఎంపీగా వేగి వెంకటేష్ ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రొంగలి దేవుడునాయుడు నక్క జోగారావు రవి తదితరులు పాల్గొన్నారు

జనసేన నుంచి వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర -మునగపాక: ఎలమంచిలి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) సమక్షంలో రాష్ట్ర బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నాయకులు కాండ్రేగుల చందు, సర్పంచ్ ఆడారి త్రిమూ ర్తులు, సరిస శ్రీను ఆధ్వర్యంలో మునగపాక మండలం పాటిపల్లి పంచాయతీ మంగళవారి పేట గ్రామం నుండి పలువురు జనసేనను వీడి వైసీపీలో చేరారు. వీరికి కన్నబాబు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. యువత మాట్లాడుతూ తమలో కొంతమంది మొట్టమొదటి ఓటును వినియోగిం చనున్నామని మా ఓటును ఫ్యాను గుర్తుపై వేసి కన్నబాబును గెలిపించుకుంటామని కాండ్రేగుల చందు, సరిస శీను సారథ్యంలో పార్టీకి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ సభలో కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతల రామకృష్ణ ప్రచారం

విశాలాంధ్ర -కశింకోట: మండ లంలోని జమాదుల పాలెం, వెదురుపెద్ది గ్రామంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతల రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, పార్లమెంట్ అభ్యర్థి తనయుడు సీ.ఎం రితిక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విరు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రానికి ఒక సమర్థవంతమైన పరిపాలన దక్షత కలిగిన నాయకుడు అవసరం ఉందని అటువంటి నాయకుడే రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ప్రకటపటంలో నడిపిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి పూర్తి మద్దతు ఇచ్చికూటమి అభ్యర్థులను గెలిపించవలసిన అవసరం ఉందన్నారు. మన ప్రాంత మంచి కోసం, అభివృద్ధి కోసం గాజు గ్లాసు, కమలం గుర్తులకు ఓటు వేయాలన్నారు. రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో అభివృద్ధి పొలాలు అందాలంటే బిజెపి అభ్యర్థిని గెలిపించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీప్రకాష్‌లో ముగిసిన సమ్మర్ క్యాంప్

జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర- పాయకరావుపేట: స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థలో గత 15రోజులుగా విద్యా ర్థులకు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు ముగిసింది. సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు యోగా, స్పోకెన్ ఇంగ్లీషు, ఆర్ట్, క్రాఫ్ట్, టేబుల్ టెన్నిస్, సంగీతం, డాన్స్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఖోఖో, క్రికెట్ తదితర అంశాలపై నిష్ణాతులైన కోచ్‌లచే విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్ ఎం.వి.మాణిక్యాలు, గౌవర అతిథిగా రిటైర్డ్ జిల్లా క్రీడల అధికారి ఎస్.సూర్యారావు హాజరై విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. ముఖ్య అతిథులను విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్ ప్రకాష్ జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

మూడవ రోజు ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

విశాలాంధ్ర-యలమంచిలి: యలమంచిలి నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నాడు ప్రరంబించారు. మొత్తం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 2413 కాగా మొదటి రోజు 835 పోలింగ్ కాగ, మంగళవారం రెండో రోజు మొత్తం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 2413 కాగా రెండో రోజు 928 పోలింగ్ జరిగిందని, అలాగే బుధవారం మూడో రోజు మొత్తం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 2413 కాగా మూడవ రోజు 310 పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారి మనోరమ తెలిపారు.

పూడిమడకలో టీడీపికి షాక్

విశాలంధ్ర- అచ్యుతాపురం: యలమంచిలి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) సమక్షంలో ఉమ్మిడి జగన్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడక పంచాయతీ జాలరపాలెం నుండి మద్దు లక్ష్మణ్ టిడిపి 4 వార్డు మెంబర్ అభ్యర్థి (ఓటమి) , పోలిశెట్టి కోదండ , మద్దు రాజు తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరారు . వీరికి కన్నబాబురాజు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు .

యర్ర అప్పారావు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-చీడికాడ : వైఎస్ఆర్సిపి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు సీనియర్ నాయకులు యర్ర అప్పారావు టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు ఆయనను సత్యనారా యణ మూర్తి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అప్పారావు పార్టీలోకి చేరడంతో మండలంలోని టిడిపికి మరింత బలం పుంజుకుంది ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు సీనియర్ టీడీపీ నాయకులు పైలా ప్రసాదరావు పోతల చిన్నంనాయుడు పోతల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు

వైభవంగా గంధ అమావాస్య జాతర

విశాలాంధ్ర -యస్.రాయవరం: మండలంలో గంధ అమావాస్య జాతర వైభవంగా జరిగింది. మండలంలోని యస్. రాయవరం, కొరుప్రోలు తదితర గ్రామాల్లో నూకాంబిక ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకుని తమ మెక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రం ఎస్. రాయవరం లో నూకాంబిక జాతర సందర్భంగా వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయగా శాశ్వత అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో భారీ అన సమారాధన ఏర్పాటు చేశారు విద్యుత్ అలంకరణ బాణసంచా కాల్చారు.

దళిత బహుజన పార్టీ గెలుపునకు కృషి చేయాలి

విశాలాంధ్ర- పాయకరావుపేట: ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో దళిత బహు జన పార్టీ పాయక రావుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న తనకు గ్లాసు గుర్తుపైన, ఎంపి ఎన్నికల బరిలో గ్యాస్ సిలిండర్ పైన ఓట్లు వేసే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. పాయక రావు టపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదిపత్య కులాల మనువాద మాఫియా పార్టీలు చేస్తున్న నోట్ల కట్టలతో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ జస్టిస్ సాధనకోసం, రక్షణ, ఆత్మగౌవరం కోసం దళిత బహుజన పార్టీకి ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు, దాసరి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.